# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 13
జూన్ 2024 , పేజీలు 08


### ప్రజల రక్షణే ధ్యేయంగా
## అధికార యంత్రాంగం పని చేస్తుంది

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల రక్షణే ధ్యేయంగా అధికార యంత్రాంగం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. వర్షాకాలంలో కురిసే వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో, వరదలలో చిక్కుకునే ప్రజలను రక్షించేందుకు హైదరాబాద్లో మంచిర్యాల జోన్కు చెందిన 44 మందికి శిక్షణ అందించిన నేపథ్యంలో ప్రమాదంలో ఉన్న వారికి రక్షించడం కొరకు బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఫ్లడ్ రెస్క్యూ టీమ్ ద్వారా నిర్వహించిన డెమో కార్యక్రమానికి రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల డి.సి.పి అశోక్ కుమార్తో కలిసి హాజరయ్యారు. తరువాయి...2లో



### ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన
## జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క





**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 జూన్ సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ,ఎమ్మెల్యే కోవా లక్ష్మి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి సీతక్క కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారిధిలా వ్యవహరించే పాత్రికేయుల కోసం తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని, జర్నలిస్టుల సొంతింటి కల సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఇళ్ల స్థలాలతో పాటు విద్య, వైద్యం వంటి రంగాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.సమాజ శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న మీడియా ప్రతినిధులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ , డిసిసి అధ్యక్షుడు ప్రసాద్ రావు జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ అరిగెల నాగేశ్వరరావు ఎంపీపీమల్లికార్జున్ అలిబిన్ హైమత్ పార్టీ నాయకులు టీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ రవి నాయక్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు కే సురేష్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రాజ్ కుమార్ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జూన్ 12, సూర్య మేజర్ న్యూస్**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.వర్షాకాలపు అంటు వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం పంచాయితీరాజ్, వైద్య శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లు, ముఖ్య కూడళ్లు, డ్రైనేజిలలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, అతిసార, అమీబియాసిస్ వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. క్లోరినేషన్ చేపట్టిన తర్వాతే ప్రజలకు మంచినీటిని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, వారానికి రెండు రోజులు డ్రై డే పాటించాలని ఆదేశించారు. ఆశా, ఏఎన్ఎం, పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడి, పారిశుధ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 12 నుండి 19 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను నిర్వహించాలని ఆదేశించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు వసూలు చేసిన ఇంటిపన్ను, పెండింగ్ పనులను మండలాల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారిగా పూర్తయిన సర్వే వివరాలు సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, జిల్లా వైద్యాధికారి డా. ధన్ రాజ్, డీఆర్డీవో విజయలక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




### ఇంద్రవెల్లిలో విత్తన షాపులను, మిషన్ భగీరథ ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే మొబైల్ యాప్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఇంద్రవెల్లి,జూన్12,సూర్య మేజర్ న్యూస్**



ఇంద్రవెల్లి మండలంలో విత్తన షాపులను, మిషన్ భగీరథ ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే మొబైల్ యాప్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.స్థానిక ప్రత్తివార్ కృషి కేంద్రం విత్తన షాప్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి షాపులో ఉన్న విత్తన బ్యాగులను, రిజిస్టర్, రశీదు లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మిషన్ భగీరథ ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా పరిశీలించి, త్వరగా సర్వేను పూర్తి చేయాలని డేటా ఎంట్రీ లో పొరపాట్లు ఉండకూడదని,కరెక్ట్‌గా నమోదు చేయాలని ఆదేశించారు.పలు సమస్యలు జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని అన్నారు.



సూర్య
గురువారం 13 జూన్ 2024

ప్రజల రక్షణే ధ్యేయంగా

# అధికార యంత్రాంగం పని చేస్తుంది

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని లోతట్టు ప్రాంతాలలో గత సంవత్సరంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఆపద రాకుండా



తక్షణమే రక్షణ చర్యలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఒక కానిస్టేబుల్, స్పెషల్ పార్టీ నుండి 20 మంది కానిస్టేబుళ్ళు మొత్తం 44 మందికి శిక్షణ అందించడంతో పాటు అవసరమైన రక్షణ పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన టీం సభ్యులు వరద ప్రాంతాలలో చిక్కుకున్న వారిని



కాపాడటంతో పాటు రక్షణ చర్యలలో భాగంగా రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా పడిపోయిన చెట్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలో ఎక్కడైనా ప్రమాదం జరిగితే వెంటనే అప్రమత్తమై ఎలాంటి నష్టం జరుగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో వర్షాకాలంలో ఏర్పడే వరద పరిస్థితులలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి నష్టం, పశువులు, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా రక్షణలో భాగంగా వరద పరిస్థితులలో వినియోగించే 5 హెచ్.పి. మోటార్తో కూడి 10 సీటర్ బోట్, 10 లైఫ్ బోయ్స్, 50 సీ మాస్టర్ లైఫ్ జాకెట్స్, 5 మెడికల్ స్ట్రెచర్స్, 4 వుడ్ కటర్స్ పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. సుశిక్షితులైన 44 మంది సభ్యులతో కూడిన ఫ్లడ్ రెస్క్యూ టీమ్ సభ్యులు అందుబాటులో ఉంటూ ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, గోదావరిఖని ఎ.సి.పి.లు, ప్రకాష్, రమేష్, ఏ.ఆర్. ఎ.సి.పి. ప్రతాప్, పోలీసు శాఖ అధికారులు, ఎన్.డి.ఆర్.ఎఫ్. టీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ చాంద నూతన ఎస్సైని

# కలిసిన బిజెపి నాయకులు

**లక్ష్మణ చాంద, జూన్ 12,సూర్య మేజర్ న్యూస్,**

మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి. సుమలతను బుధవారం మండల బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి




శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మంచి సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల కన్వీనర్ పొలాస గోవర్ధన్, ఉపాధ్యక్షులు గుడ్డ రంజిత్, నాయకులు మింగు అనిల్, నాగుల రాజ్ కుమార్, రాపాని గంగాధర్, ఆలూరి రాజు, ఏలేశ్వర్ గంగాధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ చాంద నూతన ఎస్సైని

# కలిసిన కాంగ్రెస్ నాయకులు

**లక్ష్మణ చాంద, జూన్ 12,సూర్య మేజర్ న్యూస్,**

మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన బి. సుమలతను మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం ఇచ్చి శుభ కాంక్షలు తెలిపారు. మండల ప్రజల తో సన్నిహితంగా ఉండి మంచి సేవలను



అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ వోడ్నాల రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు ఈటల శ్రీనివాస్, నాగేష్, నరేష్ రెడ్డి, అట్ల చిన్న రాంరెడ్డి, ప్రతాపరెడ్డి, బిట్లింగు నారాయణ, సమ్మెట రవి, గంగాధర్ గౌడ్, గురాల లింగారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసుల భాగంగా

# వాలీబాల్ కిట్‌ను అందజేసిన సీఐ

**తలమడుగు,జూన్ 12,సూర్య మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తలమడుగు మండలంలోని పల్సికే గ్రామంలో బుధవారం రోజు ఫ్రెండ్లీ పోలీస్ లో భాగంగా గ్రామంలోని యువతకు స్ఫూర్తిని నింపడానికి వాలీబాల్ కిట్లును అదిలాబాద్ రూరల్ సిఐ పనిధర్ చేతుల మీదుగా



వారికి ఇవ్వడం జరిగినది.కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఐ బి.సురేందర్, హెడ్ కానిస్టేబుల్ ఠాకూర్ జగన్ సింగ్ గ్రామ పటేల్ నైతం రాము మహాజన్ ఉత్తం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ మరియు గ్రామ పెద్దలు హాజరైనారు. ఇదే స్ఫూర్తిగా గ్రామంలోని యువత పాఠశాలలోని పరిసర ప్రాంతాలను శ్రమదానంతో శుభ్రపరిచినారు.

## పాఠశాలలు ప్రారంభం

**బెజ్జూర్,జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**బెజ్జూర్ మండల వ్యాప్తంగా పాఠశాలలు బుధవారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా మండలంలోని జెడ్పిఎస్ఎస్ బెజ్జూర్,ఎంపీపీఎస్ బెజ్జూర్,ఉర్దూ మీడియం బెజ్జూర్,అంబేద్కర్ నగర్,ఎలకపల్లి,చిన్న సిద్దాపూర్,పెద్ద సిద్దాపూర్,రంగాపూర్, నాగుల్వాయి గ్రామాల్లో ఏకరూప దుస్తులు,పాఠ్యపుస్తకాలను ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్కులు,ఏకరూప దుస్తులు అందించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వారన్నారు.గ్రామాల్లోని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జూర్ జడ్పీఎస్ఎస్ హెచ్.ఎం సునీత,పంచాయతీ కార్యదర్శులు తుకారాం,వైకుంఠం,గ్రామ సంఘ అధ్యక్షులు వనిత,లక్ష్మి,భారత,సిసి భద్రయ్య,వీఓఏలు,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, నాయకులు జావిద్ అలీ ఖాన్,కొట్రంగి భీమన్న పాల్గొన్నారు.



మెగా రక్తదాన వైద్య శిబిరాన్ని

# విజయవంతం చేయాలి

-ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్

**జైనూర్ మే 12సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో రేపు ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆదివాసి మిత్ర వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ఆడ వెంకటేష్, మండల కోఆర్డినేటర్ తుమ్రం దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రక్త దాతలు ఎవరైనా పాల్గొని మెగా రక్త దాన వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. రక్తదానం చేయడం వల్ల ఒక జీవితాన్ని కాపాడిన వారు అవుతారని అన్నారు. జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాలకు చెందిన ఎవరైనా యువకులు రక్తదానం చేయాలంటే ముందుగానే ఈ మొబైల్ నెంబరు వాట్సాప్ 9347551185 కు మీ పేరు మొబైల్ నెంబర్ పంపాలని వారు కోరారు.

పండగ వాతావరణం సంతరించుకున్న

# ప్రభుత్వ పాఠశాలలు

**తలమడుగు,జూన్ 12,సూర్య మేజర్ న్యూస్,**

ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి కోరారు. తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేసవికాలం సెలవుల తర్వాత ప్రారంభం కావడంతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలతో ఓ పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల నిధులలో కట్టించిన డ్రింకింగ్ వాటర్ సింక్, టాయిలెట్స్, క్లాస్ రూమ్ లో ఫ్యాన్లు లైట్లు పెట్టించడం జరిగింది వాటిని ఈరోజు జడ్పిటిసి ఎంపీపీ ప్రారంభించడం జరిగింది.మొదటిరోజు మండల కేంద్రంలో మరియు మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభోత్సవ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అందులో భాగంగా విద్యార్థులకు పుస్తకాలను మరియు బడి బట్టలను అందజేశారు. తలమడుగు ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావు మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు బడికి రావాలని కోరారు. మన పాఠశాల పియంసి లో సెలెక్ట్ కావడం మన అదృష్టమని ప్రభుత్వ నిధులు మన బడికి వచ్చి



అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని సూచించారు. ప్రస్తుతం త్రాగునీటి సౌకర్యం టాయిలెట్ మరియు ప్రతి తరగతి రూమ్లో ఫ్యాన్లు లైట్లు పెట్టించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణ, నాయకులు వెంకట యాదవ్ గంగన్న రవికాంత్ యాదవ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.





### వంతెన పనులను
# సత్వరమే పూర్తిచేయాలి
### - జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క



**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని వంతెనలు, రహదారుల పనులను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ, అప్పపెల్లి గ్రామాల మధ్యలోగల వాగుపై కోటి 82 లక్షలతో నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క జడ్పీ



ఛైర్పర్సన్ క్రిష్ణారావు, ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసన సభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీశ్ బాబు, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరివేణు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వంతెన పనులను సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. వర్షాకాలం కావడంతో ఇరు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వంతెన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. అనంతరం ఆసిఫాబాద్ మండలంలోని వాడిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల క్రింద 6 లక్షల 20 వేల రూపాయలతో నిర్మించిన గదులను మంత్రి ప్రారంభించారు. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభమయ్యాయని అన్నారు. అర్హత గల బాలలందరు బడిలోనే ఉండాలని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల కింద ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడంతో ప్రైవేటు పాఠశాలలకి ధీటుగా మారాయని చెప్పారు. ప్రతి పాఠశాలలోనూ త్రాగునీరు, విద్యుత్తు, టాయిలెట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు సైతం ఐఏఎస్లు, ఐపీఎస్లు అయ్యారనీ, పట్టుదల, నిబద్ధత ఉంటే ఏదీ అసాధ్యం కాదని చెప్పారు. 6 నుండి 14 ఏండ్లలోపు బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని తెలిపారు. అంగన్ వాడీలలో కూడా ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెడుతున్నట్లు, రెండున్నర సంవత్సరాల పిల్లల్ని నర్సరీ, 3-4 సంవత్సరాల పిల్లల్ని ఎల్కేజీ, 4-5 సంవత్సరాల పిల్లల్ని యూకేజీగా విభజించి వారికి పూర్వ ప్రాథమిక విద్య అనుభూతులు అందించడం జరుగుతుందని తెలిపారు. దీనికోసం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అన్ని స్థాయిలలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, యంపీపీ మల్లిఖార్జున్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పాఠశాలలలో
# నాణ్యమైన విద్యను అందించాలి
### - మండల విద్యాధికారి పర్యవేక్షణ చేస్తూ ఉండాలి
### - తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి
### - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజరిర్షా

**ఇంద్రవెల్లి, జూన్ 12,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని ఖానాపూర్





నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజరీర్షా అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ 2 ఎస్సి కాలనీ గల పాఠశాలలో ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి, వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తుందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యా బోధనను అందిస్తున్నమన్నారు. విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి సీఎం రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందన్నారు. పాఠశాలలో నీటి, మరుగుదొడ్ల, ప్రహరీ గోడ, అదనపు గదుల నిర్మాణ పనులను ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు. ప్రవేట్ పాఠశాలలో వేలకు వేలు డబ్బులు పెట్టి తల్లి తండ్రులు మోసపోవద్దన్నారు. సర్కారు బడుల్లో చదువుకోవాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు కార్యాలయాలను పర్యవేక్షణ చేస్తూ ఉండాలని సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దుబాయ్‌లో ఎల్లాపూర్ గ్రామ వాసి మృతి

**ఖానాపూర్ ,జూన్ 12,సూర్య మేజర్ న్యూస్ :**

ఎన్నో ఆశలు... కోరికలతో పొట్ట చేతి పట్టుకుని జీవనోపాధికోసం ఎడారి దేశం అయిన దుబాయ్ దేశానికి నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాత ఎల్లాపుర్ గ్రామానికి చెందిన కుంచపు గంగారాం వెళ్ళడం జరిగింది. వెళ్లిన కొద్ది రోజులకే ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని చనిపోయాడు అని వారి అనుచరుల ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుంచపు గంగారం, కుంచపు గంగవ్వల కుమారుడు అయిన గంగారం ఆర్థిక ఇబ్బందులు మరియు ఏజెంటు మోసాలతో కుంగిపోయి ఉరి వేసుకున్నాడు అనే వార్త విన్న వారి కుటుంబ సభ్యులలో మరియు స్థానికంగా విషాద ఛాయలు అమలుకున్నాయి . అధికారులు వారి కుటుంబానికి అండగా ఉండాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



గంగారాం ( ఫైల్ ఫోటో )

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి
### - గ్రామ పటేల్ రఘునాథ్



**జైనూర్ మే 12సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం భుసిమెట్ట క్యాంప్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మొదటి రోజు విద్యార్థులకు నోటు బాక్స్ మరియు యూనిఫామ్ పంపిణీ చేసిన గ్రామ పటేల్ సరకుండే మాట్లాడుతూ మీరు చదివి మంచి పేరు తీసుకురావాలని కోరారు మీ భవిష్యత్తు మీ దగ్గరే ఉందని అన్నారు రఘునాథ్ శాంతబాయి ఉపాధ్యాయులు సూక్ లాల్ లక్ష్మీ బాయి ఏఎన్ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భక్తులకు నివాళులు

**మంచిర్యాల టౌన్, జూన్ 12,సూర్య మేజర్ న్యూస్ :**

జమ్ముకాశ్మీర్ లో 09-06-2024 ఆదివారం శివ ఖోరీ ఆలయం నుంచి మాతా వైష్ణో దేవి మందిరానికి వెళుతున్న 53 మంది భక్తులతో వెలుతున్న బస్సుపై ఉగ్రవాదులు అతిదారుణంగా భక్తులు మరియు చిన్న పిల్లలు ఉన్నటువంటి బస్సు పై విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో 9 మంది మృతి చెందారు కొందరు తీవ్రంగా గాయపడ్డారు ఇంకా కొంతమంది ఆచూకీ కూడా తెలియలేదు.ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల ఆత్మ శాంతి కొరకు బుధవారం మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రక్త నిధి కేంద్రంలో క్యాండిల్స్ వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, కోశాధికారి సత్యపాల్ రెడ్డి , స్టేట్ మేనేజింగ్ కమిటి సభ్యులు , మధుసూదన్ రెడ్డి , జిల్లా మేనేజింగ్ కమిటి సభ్యులు కాసర్ల శ్రీనివాస్ , రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ రక్తనిధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలి

● రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,జూన్ 12.సూర్య మేజర్ న్యూస్**

ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా కలిసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ







మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క జడ్పీ చైర్పర్సన్ క్రిష్ణారావు, ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసన సభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీశ్ బాబు, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఉట్నూరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరివేణు, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ లతో కలిసి జిల్లా అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. వర్షాకాలం కావడంతో రానున్న మూడు నెలలు జిల్లాలోని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. కలుషితమైన నీరు త్రాగడం వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని తెలిపారు. గిరిజన గ్రామాలు ఎక్కువగా









ఉండటం వల్ల విషపురుగుల వల్ల ఏమైనా హాని జరిగినపుడు వైద్యులు వెంటనే స్పందించాలని, అందుకు సిబ్బంది తగిన ఔషధాలతో ఉండాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. వైద్యశాఖలోని ఖాళీలను భర్తీ చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ కళాశాలలో పొరుగు సేవల క్రింద జిల్లా వాసులకే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. మురికి కాలువలలో పూడికతీత కార్యక్రమం చేపట్టాలన్నారు. రహదారులపై గుంతలను పూడ్చివేసి నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో బావులు, బోరు బావులు, చేతిపంపులు ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టాలన్నారు. దోమల నివారణ కోసం దోమల మందులను వారంలో రెండురోజులు పిచికారి చేయాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. వరదలు, వాగులు పొంగినపుడు అప్రమత్తంగా ఉండి ప్రాణహాని జరుగకుండా చూడాలన్నారు. ప్రజలను అటువైపుగా వెళ్లకుండా పర్యవేక్షించాలన్నారు. జిల్లాను పదవతరగతి ఫలితాల్లో ముందువరుసలో ఉంచాలన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతుల పనులు త్రాగునీరు, టాయిలెట్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు వంటి పనులను చేపట్టి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాఠశాలల్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. జిల్లాలో పత్తిసాగు ఎక్కువ ఉన్నందున రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా చూడాలన్నారు. వ్యాపారులు, దళారులు నకిలీ విత్తనాలను విక్రయించినా, నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయించినా పీడీయాక్టు కేసులు నమోదు చేయాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ఆసిఫాబాద్ నుండి ఉట్నూరు ఎక్స్ రోడ్ వరకు రహదారి మరమ్మతుల పనులను వెంటనే ప్రారంభించి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రహదారుల అనుమతులు తీసుకోవాలన్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాజంపేట గ్రామపంచాయతీ ఏర్పాటుపై అధికారులతో మాట్లాడి పరిశీలిస్తామన్నారు. అటవీ శాఖ అధికారులు పోడు రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించకూడదన్నారు. గతం నుండి సాగుచేస్తున్న భూముల్లో జోక్యం చేసుకోకూడదని అన్నారు. ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్ సహకారంతో జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్ళేవిధంగా సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ఆర్డీవోలు లోకేశ్వరావు, కాశబోయిన సురేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య- ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్**

ప్రైవేటు పాఠశాలల్లో కన్నాప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. రాష్ట్రమంతట పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా బుధవారం రోజున మండలంలోని వడూర్ గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమానికి బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పుస్తకాలు యూనిఫామ్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో పాల్గొనడం పిల్లలతో కలవడం సంతోషంగా ఉందన్నారు.అలాగే విద్యార్థులకు ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.వడూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చదివిన పద్మావతి, హర్షిత, శ్రీనిధి లు ఇటీవల జరిగిన10వ తరగతి పరీక్షల్లో 9.0 శాతం ఉత్తీర్ణత సాధించారని వారికి బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.మన ఊరు మన బడి అన్నప్పుడు మన ఊరిలో ఉన్న ప్రభుత్వ బడిలో మనం చదువుకోవాలని,తెలంగాణ రాష్ట్రం వచ్చాక



ప్రభుత్వ పాఠశాలలు ప్రవేటు పాఠశాలల కంటే మార్కులు ఎక్కువ సాధిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దాం

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 జూన్ సూర్య మేజర్ న్యూస్**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాను సమిష్టి కృషితో అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా,జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మీ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లాలోని వాంకిడి మండలం సవాతి గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం రాయి సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా అందరి సమన్వయంతో కృషి చేద్దామని అన్నారు. భీమ్ రావ్ ఆశయాల వెలుగులో జిల్లాలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంగ్లాండ్ కు చెందిన హైమన్






డార్ఫ్ ఆదివాసీల జీవితాలపై అధ్యయనం చేసి వారి సమస్యలను పరిష్కరించేందుకు నివేదికల రూపొందించి కేంద్రానికి అందజేసి ఆదివాసి, గిరిజనుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, ఆదివాసీల అభివృద్ధిలో హైమన్ డార్ఫ్ చేసిన పరిశోధనలు ప్రధాన భూమిక పోషించాయని అన్నారు. హైమన్ డార్ఫ్ తన కుమారుడికి లచ్చు పటేల్ అని పేరు పెట్టడంలో ఆదివాసీలకు ఇచ్చిన ప్రాధాన్యత తెలుస్తుందని అన్నారు. ఆదివాసీల అణిచివేతను ఎదిరించిన కొమురం భీం చేసిన వీరోచిత పోరాటం కారణంగా నేడు ఆదివాసీలు అనేక హక్కులను అనుభవిస్తున్నారని, కొట్నాక భీమ్ రావ్ అందించిన ఆదర్శ పాలనతో ఆదివాసీలు సంతోషంగా ఉంటున్నారని తెలిపారు. ప్రజల వద్దకు అధికార యంత్రాంగం తరలివచ్చి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని, త్వరలో జరగనున్న కేస్లాపూర్ జాతరలు నిర్వహించే ప్రజాదర్బార్ లో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో వివిధ సమస్యలపై అందించే దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదివాసి, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని అన్నారు. రాయి సెంటర్ లో దాదాపు 40 గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు సంప్రదించవచ్చని, ఎన్నో వ్యయ ప్రయాసలకు వచ్చి అధికారుల వద్దకు వెళ్లేందుకు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మండల స్థాయి అధికారులతో స్థానిక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. భవనాలు, రోడ్లు, భూములు, ఇండ్లు ఇతర ప్రజా సంబంధిత పనులను నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ పరిధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న ఐక్యత, నమ్మకాలు, విశ్వాసాలు,ఆచార సంప్రదాయాలు, నీతి నిజాయితీలను కాపాడుకుంటూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. రాయి సెంటర్ల అభివృద్ధి, నిర్వహణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తుందని, జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు పున ప్రారంభించడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని, ఇదే క్రమంలో రాయ్ సెంటర్ పరిధిలోని మహిళలకు అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మండల స్థాయి అధికారులకు తగు ఉత్తర్వులు జారీ చేస్తామని, రాయ్ సెంటర్ నిర్వహణకు విధివిధానాలను రూపొందించి పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలో ప్రజా ప్రయోజనాల కొరకు చెక్ డ్యాములు, బోర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలతో పాటు రహదారులు, అంతర్గత రహదారులు, వంతెనల నిర్మాణంలో నెలకొన్న అటవీ శాఖ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన హైమన్ డార్ఫ్ పేరుతో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయ్ సెంటర్ పెద్దలు, పటేళ్లు, సార్పడీలు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనిషి జీవితంలో

# గొప్ప మార్పుకు చదువే ప్రధానం

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల,జూన్12, 2సూర్య మేజర్ న్యూస్ :**

మనిషి జీవితంలో గొప్ప మార్పుకు చదువు మాత్రమే ప్రధానమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. 2024-25 విద్యా సంవత్సరం పాఠశాలల పున:ప్రారంభంలో భాగంగా బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, రాపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా





సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందనని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు నిష్ణాతులై, అనుభవజ్ఞులై ఉంటారని, విద్యార్థులు చదువులో రాణించేందుకు తల్లిదండ్రులు తమ వంతు ప్రోత్సాహం అందించాలని తెలిపారు. నేటి సమాజంలో అన్ని రంగాలలో ఉన్నత స్థానాలలో నిలిచిన ఎంతో మంది ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఇంజనీర్స్, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రగతి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజునే ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేయాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందని, స్వయం సహాయక సంఘాల సహాయంతో దాదాపు 43 వేల ఏకరూప దుస్తుల జతలు తయారు చేయడమే లక్ష్యంగా ప్రతి మండల కేంద్రంలో కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని, పాఠశాలల్లో నెలకొన్న మరమ్మత్తు పనులు, సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వేసవి సెలవులకు ముందు, పాఠశాలలు ప్రారంభించిన తరువాత పాఠశాలల్లో జరిగిన అభివృద్ధి పనులు స్పష్టంగా కనపడుతున్నాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల శిక్షణలో విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణిస్తూ సమాజంలోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని సుశిక్షితులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జెడ్.పి.టి.సి. శ్రీనివాసరావు, ఎం.పి.పి. మందపల్లి స్వర్ణలత, గ్రామ సమైఖ్య సంఘ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోలు లక్ష్యానికి చేరువలో మంచిర్యాల జిల్లా

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల టౌన్,జూన్ 12, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసేందుకు నిర్దేశించిన లక్ష్యానికి చేరువలో ఉన్నామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 286 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 24 వేల 532 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 55 వేల 330 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేసి 263 కోట్ల 53 లక్షల రూపాయలు సంబంధిత రైతు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 1 లక్షా 55 వేల 330 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, 1 లక్ష 39 వేల 43 మెట్రిక్ టన్నుల ధాన్యం, 23 వేల 650 మంది రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన గన్నీ సంచులు, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వరిధాన్యంను ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన మేరకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

# మిషన్ భగీరథ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,జూన్12, సూర్య మేజన్ న్యూస్ :**
జిల్లాలో మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట గ్రామపంచాయతీలో సర్వే ప్రక్రియలో భాగంగా స్వయంగా యాప్లో వినియోగదారుల వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేను వేగవంతం చేయాలని, జిల్లాలోని నల్లా కనెక్షన్లు కలిగిన నివాసాలు, ఇంకా ఇవ్వవలసిన నల్లా కనెక్షన్లు, నూతనంగా నిర్మించబడిన నివాసాలకు ఇవ్వవలసిన నల్లా కనెక్షన్లు ఇతరత్రా పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని జిల్లా వ్యాప్తంగా సేకరించి యాప్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమానితో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ నంబర్లు, కులం, మహిళ / పురుషులు, చరవాణి ఇతర వివరాలు, నీటి సరఫరాకి సంబంధించి ఫొటోలు యాప్లో పొందుపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి నిర్వీర్యంపై

## బొగ్గుగని ఎదుట నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన



**బెల్లంపల్లి, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి మూసి వేసి నిర్వీర్యం చేసేందుకు యాజమాన్యం చేస్తున్న చర్యలకు నిరసనగా బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బొగ్గుగని కార్మికులు ఏ ఐ టీ యూసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి గని ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఐ టీ యూ సీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్, సాహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్ లు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కావాలని బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని మూసివేసే చర్యలకు పాల్పడుతుందని వారు పేర్కొన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఈ ఏరియా ఆసుపత్రిలో వైద్య నిపుణులకు , వైద్య సిబ్బందిని తక్షణమే నియ నించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా సింగరేణి సంస్థ సీ అండ్ ఎం డీ బలరాం నాయక్, సీ ఎం వో లు వెంటనే స్పందించి ఆసుపత్రి మూసివేత చర్యలను నిలిపి వేసి కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంతెన రమేష్,బుర్క ప్రశాంత్,మిట్టపల్లి రమేష్,పొట్ల రాయలింగు,ఎం రమేష్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక పనులకు చట్ట ప్రకారం చర్య

### - ఖానాపూర్ ఎస్సై లింబాద్రి

**ఖానాపూర్ ,జూన్12,సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ పట్టణంలోని స్లాటర్ హౌస్ (కాటిక దూకణాన్ని) ఖానాపూర్ ఎస్సై జి. లింబద్రీ ,ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ తో పాటు బుదవారం పరిశీలించినారు. ఈ సందర్బంగా ఎస్సై వారికి తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.అదేవిధముగా రాబోవు బక్రీద్ పండగను పురస్కరించుకొని,ముస్లిం ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండగను జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసినట్లయితే చట్టం ప్రకారం చర్య తీసుకుంటామని ఖానాపూర్ ఎస్సై లింబాద్రి తెలిపినారు.వారి వెంట పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



### బెల్లంపల్లి సిఓఈలో

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల అందజేత

## - ముఖ్య అతిదిగా బెల్లంపల్లి ఎంఈఓ మహేశ్వర్ రెడ్డి

**బెల్లంపల్లి, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**
నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ప్రిన్సిపల్ ఐనాల సైదులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఎంఈఓ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పాఠ్యపుస్తకాల పంపిణీ అనంతరం ఎంఈఓ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలలో సమాచారాన్ని ఎప్పటికీ ఎప్పుడు ఉపాధ్యాయుల సహకారంతో కొత్త విషయాలను సూక్ష్మ దృష్టితో చదవడం అలవాట్లుకోవాలన్నారు. విద్యార్థులు విజయవంతంగా గత తరగతులను పూర్తిచేసుకుని నూతన విద్యా సంవత్సరంలో పై తరగతులకు రావడం అభినందనీయమన్నారు.



ఉత్తమ జ్ఞానంతో అన్ని విషయాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండడం వల్ల ఉత్త ఉత్తమ విద్యార్థిగా తయారు కావచ్చును అన్నారు. సమాజాన్ని అర్థం చేసుకుంటూ పాఠ్యపుస్తకాలలోని అంశాలను అనుసంధానం చేసుకోవడం విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# విచారణపై పరిష్కారం వచ్చిన తరువాత సభ్యత్వానికి అవకాశం

## - జిల్లా మత్స్యశాఖ అధికారి డి.సత్యనారాయణ

**మంచిర్యాల,జూన్12, సూర్య మేజన్ న్యూస్ :**
జిల్లాలోని చెన్నూర్ పెద్ద చెరువులో సభ్యత్వం విషయంలో హైకోర్టు నందు ఉన్న విచారణపై పరిష్కారం వచ్చిన తరువాత సభ్యత్వానికి అవకాశం కల్పించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి డి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గడ్డం వివేకానందతో జరిగిన సమావేశంలో చెన్నూర్ పెద్ద చెరువులో చేపల వేట విషయంలో ముదిరాజ్, గంగపుత్రుల మధ్య కొనసాగుతున్న సమస్యలో హైకోర్టులో కొనసాగుతున్న విచారణపై పరిష్కారం వచ్చిన తరువాత చెరువు శిఖం ఆధారంగా ముదిరాజ్లకు సభ్యత్వం కల్పించేందుకు అవకాశం ఉంటుందని వివరించడం జరిగిందని తెలిపారు.

# క్రీడా పాఠశాలల ఎంపిక కొరకు పోటీల నిర్వహణ

## - జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజవీరు

**మంచిర్యాల,జూన్12, సూర్య మేజన్ న్యూస్ :**
రాష్ట్రంలోని 3 క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కొరకు మండల, జిల్లా స్థాయి లలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజవీరు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న బాలబాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సెప్టెంబర్ 1, 2015 నుండి ఆగస్టు 31, 2016 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 28వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో, మండల స్థాయిలో ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకు మండల విద్యాధికారులు నిర్వహిస్తారని తెలిపారు. మండల స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మండల రెవెన్యూ, విద్య శాఖల అధికారులు, పి.డి.లు, పి.టి.లు ప్రతి మండలం నుండి 10 పాయింట్లకు తగ్గకుండా ఉన్న వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించాలని, జిల్లా స్థాయిలో ఎంపికైన వారిని జూలై 7, 8 తేదీలలో మేడ్చల్ జిల్లాలోని హకీంపేటలో జరుగనున్న పోటీలకు పంపించడం జరుగుతుందని, జిల్లా నుండి 20 మంది బాలురు, 20 మంది బాలికలకు ఎంపిక పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లాలో గల హకీంపేట క్రీడా పాఠశాల, కరీంనగర్లోని రీజనల్ క్రీడా పాఠశాల, ఆదిలాబాద్ లోని రీజనల్ క్రీడా పాఠశాలలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థినీ, విద్యార్థులు ఆధార్ కార్డు ఒరిజినల్, నకలు ప్రతి, బోనఫైడ్ సర్టిఫికెట్ (4వ తరగతి చదువుతున్నది), 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్టు, పుట్టిన తేది, కులం ధృవీకరణ పత్రాలు, 5 ఫొటోలతో ఎంపిక పోటీలకు హాజరు కావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# ముగిసిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు

**మంచిర్యాల టౌన్, జూన్ 12,సూర్య మేజర్ న్యూస్ :**మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ,జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్ పటేల్, టిపిసిసి సభ్యులు చిలువేరు శంకర్, కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్, విశ్వనాథ ఆలయం డైరెక్టర్ వద్దాల రవీందర్లు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సాంస్కృతిక పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వంగళ శ్రీధర్ మాస్టర్, డాక్టర్ రంగా జ్యోతిలు వ్యవహరించారు. ఈ పోటీలలో విజేతలుగా శాస్త్రీయ నృత్యం సీనియర్ గ్రూప్ విభాగం లో ప్రథమ బహుమతి వెన్నెల లాస్య గ్రూప్ ఆదిలాబాద్,ద్వితీయ బహుమతి శ్రీనిధి నృత్యాలయం గ్రూప్ నస్పూర్,శాస్త్రీయ నృత్యం జూనియర్ గ్రూప్ విభాగంలో ప్రథమ బహుమతి నటరాజ్ కళ క్షేత్రం జన్నారం, ద్వితీయ బహుమతి శ్రీనిధి నృత్యాలయం నస్పూర్,జానపద జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి బిట్ బిట్ ప్రశాంత్ గ్రూప్ గోదావరిఖని, ద్వితీయ బహుమతి వర్షిణి గ్రూప్ మంచిర్యాల,జానపద సీనియర్ విభాగం లో ప్రథమ బహుమతి అర్జున్ హార్ట్ బీట్ గ్రూప్ మంచిర్యాల, ద్వితీయ బహుమతి సమీక్ష అకాడమీ గ్రూప్ రామకృష్ణాపూర్,సినిమా వెస్ట్రన్ జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి సత్య శ్రీ డాన్స్ అకాడమీ గ్రూప్ మంచిర్యాల , ద్వితీయ బహుమతి నటరాజ్ కళ క్షేత్రం గ్రూప్ జన్నారం, సినిమా వెస్ట్రన్ సీనియర్ విభాగం లో ప్రథమ బహుమతి డిఎస్ కంపెనీ గ్రూప్ ఆసిఫాబాద్, ద్వితీయ బహుమతి బిట్ బిట్ ప్రశాంత్ గ్రూప్ గోదావరిఖని, జానపద జూనియర్ సోలో విభాగం లో ప్రథమ బహుమతి అశ్విత నిర్మల్, ద్వితీయ బహుమతి శ్రీమహిత మంచిర్యాల తదితరులు నిలిచారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లానృత్యకళాశాలఅధ్యక్షులుసంతోష్,గౌరవఅధ్యక్షులు మధుకర్ ,సీనియర్ డ్యాన్స్ మాస్టర్లు లక్ష్మణ్, అర్జున్, సది,రమేష్, శ్రీకాంత్, విజయ్,మనోహర్,గిరి,దినేష్,స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

### - ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

**మందమర్రి టౌన్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని సింగరేణి కేకే ఓసిపి ఓబిలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం కేకే ఓసిపి పై కాంట్రాక్టు కార్మికులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచి, వారి ఇతర సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఎండి అక్బర్ ఆలీ, కేకే ఓసి పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ

**మందమర్రి టౌన్ , జూన్ 12, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆచార్య జయశంకర్ బడిబాటలో బాగంగా మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో బుధవారం నూతన విద్యా సంవత్సర ప్రారంభ సందర్భంగా పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో సుమారు 11 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన మరమ్మతు పనులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఫిల్టర్ బెడ్) ప్రధాన ఉపాధ్యాయుడు ఇన్నారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, మెప్మా టిఎంసి రఘురాం, పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

**నిర్మల్ జూన్ 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ లోని మంజులాపూర్ కాలనీలోని ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సిద్ధ పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పనుల తీరును పర్యవేక్షించిన ఎంపిడిఓ

**మందమర్రి టౌన్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్.**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్మాణ పనులను మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సందర్శించి, మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. బుధవారం మందమర్రి మండలంలోని ఎమ్మెల్యే కాలనీ, గుడిపల్లి,పొన్నారం,సారంగపల్లి, శంకర్‌పల్లి తదితర గ్రామపంచాయితీలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం వెంకటాపూర్, పొన్నారం గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను తనిఖీ చేశారు.అనంతరం పొన్నారం గ్రామపంచాయతీలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని,అంగన్వాడి పాఠశాలను సందర్శించి, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి, అంగన్వాడి లకు తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

### - ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్నీ వసతులు కల్పించడం జరుగుతుంది

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి జూన్ 12, సూర్య మేజర్ న్యూస్**



ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్నీ వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.బుధవారం ఖానాపూర్ మండలం మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు పులా బొకే ను అందించి, బ్యాండు మేళాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన, ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాల వంటి ఎన్నో ప్రభుత్వం ప్రోత్సహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో త్రాగునీరు, మరుగు దొడ్లు, విద్యుత్, వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. గత పదవ తరగతి ఫలితాల్లో 9.8 జిపిఏతో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన నలుగురు విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ, దీనిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఐఐఐటి, ఐఐటి, జేఈఈ, నీట్ వంటి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలలలో వంద శాతం హాజరు నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. బడిబాట కార్యక్రమ పోస్టర్ ను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మరుగు దొడ్లు, త్రాగు నీరు, విద్యుత్ మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి ఈనెల పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో ఆయనను కలెక్టర్ సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, త్రాగునీటిని అందించాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో డీఈవో రవీందర్ రెడ్డి,తహసిల్దార్ శివరాజ్, ఎంపీడీవో సునీత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు హసీనా,ఎంపీపీ అబ్దుల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ పై ఆధారపడిన వారిపై చిన్న చూపు ఎందుకు ?

**రామకృష్ణాపూర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్.**

ఆసరా పెన్షన్ పైన ఇటు అధికారులు కానీ వాటి పంపిణీదారులు కానీ చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు పందుల రవి రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు మారపల్లి నరేష్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల ఆసరా పెన్షన్లు గత నెల చివరి వారంలో పోస్ట్ ఆఫీస్ ఎకౌంట్లో జమ అయినా కానీ పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపిణీ చేసేవారు ఇంకా రాలేదు అంటూ మాయ మాటలు చెప్తు ఆసరా పెన్షన్ ఇవ్వడం లేదు అని అన్నారు, పై అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్తే పోస్ట్ ఆఫీస్ వారి అకౌంట్లో డబ్బులు జమ అయినాయి ఇంకా పెన్షన్ ఇవ్వవలసిన బాధ్యత పోస్ట్ ఆఫీస్ వారిదని చెప్తున్నారు, దీనిపైన ఎవరు చర్య తీసుకోవడం లేదు దివ్యాంగుల మీద ఇంత చిన్నచూపు ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు, ఆసరా పెన్షన్ పై ఆధారపడి బ్రతికే వాళ్ళు పరిస్థితిని అర్థం చేసుకొని వారికి పెన్షన్ త్వరగా ఇప్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా చేక్కు అందజేత



**కౌటాల 12 సూర్య మేజర్ న్యూస్**

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద 436 రూపాయలు కట్టి అనారోగ్య కారణంగా మరణం పాలైన కౌటాల గ్రామానికి చెందిన శ్రీ గాండ్ల శ్రీనివాస్ భార్య అయిన మేఘరాణి రెండు లక్షల రూపాయల బీమా పరిహారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు, కౌటాల శాఖ మేనేజర్ నరసింహస్వామి బుదవారం రోజు అందించారు. కౌటాల శాఖ యందు ఖాతాలు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరు ఇటువంటి బీమాను చేసుకోవడం వలన దురదృష్టవశాత్తు మరణం సంభవించిన యెడల వారికి బీమా సౌకర్యం ఉంటుందని అందరూ తప్పకుండా బీమా చేసుకోవాలని ఆయన తెలియజేశారు. బ్యాంకు ద్వారా అందించబడే వివిధ ఇన్సూరెన్స్, పొదుపు పథకాలను అందరూ వినియోగించుకొని తద్వారా లభించే సౌకర్యాలను పొందగలరని, తమ తమ కష్టార్జితాలైన సొమ్మును ప్రైవేటు వ్యక్తుల దగ్గర కాకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కౌటాల శాఖలో పొదుపు చేసుకోవడం వలన సక్రమమైన వడ్డీని అందివ్వడం జరుగుతుందని మేనేజర్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌటాల శాఖ క్షేత్రాధికారి మనోహర్, అకౌంటెంట్ రాజేష్, క్యాషియర్లు గోపీ, భాస్కర్ , బ్యాంకు మిత్ర నీరజ మొదలగు వారు పాల్గొన్నారు.

## గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలి

### - ఎస్ఐ.కి వినతిపత్రం అందజేసిన మూగజీవుల సేవా సంఘం సభ్యులు.

**రామకృష్ణాపూర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్.**

భూమి మీద మూగ జీవులు అంతరించిపోతున్న తరుణంలో జీవరాసుల మనుగడ కోసం రామకృష్ణాపూర్ పట్టణంలో ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని, మూగ జీవుల సేవా సంఘం ను నెలకొల్పడం జరిగిందని అధ్యక్షుడు కటకం నాగరాజు తెలిపారు.మూగజీవులలో ప్రప్రథమంగా భారతీయులు అత్యధికంగా గోవును ఆరాధ్య దైవంగా పూజలు చేస్తూ వస్తున్న ఆచారం అందరికీ తెలిసిందే నని హిందువులతో దేవతగా పూజలు అందుకుంటున్న గోవులు ఈ కలియుగంలో నిలువ నీడ లేక కడుపునిండా తిండి లేక రోడ్లమీద కవర్లు,చెత్త తినుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గోవులను కొంత మంది ముష్కరులు ఎటువంటి అనుమతి లేకుండా దొంగతనంగా లారీలు,వ్యాన్,ట్రాలీ లలో ఆవులను అక్రమంగా రవాణా చేయడం జరుగుతుందన్నారు. గోవును కాపాడుకోవాలనే ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం 1977 సం"లో గోవధ నిషేధ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. రాజ్యాంగం లోని 48,51 నిబంధనలు కూడా గోవుల రక్షణ కొరకే రూపొందించబడ్డాయని తెలిపారు. మూగ జీవుల సేవా సంఘం మంచిర్యాల జిల్లా ప్రచార కార్యదర్శి వేముల హరిప్రసాద్ మాట్లాడుతూ మంగళవారం రాత్రి వేళ రామ కృష్ణాపూర్ పట్టణంలో కుక్కల దాడిలో తీవ్ర గాయాలైన ఒక చిన్నలేగ దూడ ప్రాణాలు కోల్పో వడంతో మూగ జీవుల సేవా సంఘం కమిటీ సభ్యులు కలిసి హిందూ సంప్రదాయ పద్ధతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి మరియు మూగ జీవుల సేవా సంఘం ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామకృష్టాపూర్ వారిని కలిసి గోవుల అక్రమ రవాణా అడ్డుకొని గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అనుమతి లేని కబేళాలను వెంటనే మూసివేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో మూగ జీవుల సేవా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కటకం నాగరాజు, ఉపాధ్యక్షుడు మర్రి స్వామి,ప్రచార కార్యదర్శి వేముల హరి ప్రసాద్,కోశాధికారి తిరుమలశెట్టి రమణరావు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన విద్యార్థులను సన్మానించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా





**ఆదిలాబాదు టౌన్,జూన్12,సూర్య మేజర్ న్యూస్**

ఎంబిబిఎస్‌లో సీట్ సాధించిన విద్యార్థులను సన్మానించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా బుదవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తన ఛాంబర్ లో ఎంఎస్ నీట్ అకాడమీ , సేవా ఫౌండేషన్ 2024, క్రిసెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్దులు నీట్ లో మొదటి సారిగా జిల్లా నుండి11 మంది ర్యాంక్ సాధించిన సందర్భంగా అభినందించి శాలువాతో సన్మానించి, సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువును పూర్తి చేసి తమ తల్లిదండ్రుల, అధ్యాపకుల ,జిల్లా పేరును నిలబెట్టాలని హితువు పలికారు.ర్యాంక్ సాధించిన విద్యార్థులు ఇఖ్రా అక్బాని నీట్ మార్క్స్ 642 అమీమా ఫిరాజ్. 543 హాదీయ తస్నీం. 538 అయిమన్ ఖానం 492 మహేక్ నాజ్.462వీరంతా ఆదిలాబాద్ లో గల ఎంఎస్ నీట్ క్రిసెంట్ జూనియర్ కాలేజీలో చదివి ఆదిలాబాద్ నుండి మొదటిసారి ర్యాంక్ సాధించడం జరిగింది.వీరితోపాటు వివిధ ప్రాంతాలలో ఆరుగురు నీట్‌లో ర్యాంకులు సాధించిన వారు అబ్దుల్ అబ్బాన్ 624, హుమేరా ఖానం 537, సాయి ఫా తబస్సుమ్ 579, షబియా 509, మరియం 472, బుష్ రా సుల్తానా 453.ఈ కార్యక్రమంలో క్రిసెంట్ జూనియర్ కాలేజ్ చైర్మన్ మొహమ్మద్ బిలాన్, ఎంఎస్ నీట్ అకాడమీ డైరెక్టర్ ఎంఏ రఫీ, సవ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు షఫిక్ అహ్మద్ అత్తర్ ,అధ్యక్షులు ఖాజా సిరాజొద్దీన్, రిజ్వాన్ ఖాన్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పేరుతో విద్యా దోపిడీ అరికట్టాలి
## ....టిబిఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరిలి లిరాజేష్

**మంచిర్యాల ,జూన్ 12,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లాలో కార్పొరేట్ విద్యా పేరుతో పుట్టగొడుగుల్లా పుట్టుక వచ్చినటువంటి ప్రైవేటు విద్యాసంస్థలు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ఆర్థిక దోపిడీకి



పాల్పడుతున్నాయని తెలంగాణ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్ విమర్శించారు. బుధవారం మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలో ఐఐటి, ఈ టెక్నో, సీబీఎస్ఈ, ఎక్సెంట్ స్కూల్,ఎస్ఆర్ డీజే , ఇంటర్నేషనల్ , మోడల్ అని పాఠశాలలో తదితర రకరకాల తోక పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులకు వలవేసి అందిన కాడికి దండుకుంటున్నారని అన్నారు. ఈ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధన ప్రకారం నోటీస్ బోర్డు ఏర్పాటు చేయకుండా విద్యాను వ్యాపారం చేస్తున్నారని తెలిపారు.ప్రతి సంవత్సరం ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ, పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేయకుండా, వారితో ఎలాంటి సూచనలు సలహాలు తీసుకోకుండా ఇష్టం వచ్చిన రీతిలో ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నారని ఆరోపించారు. కార్పొరేట్ పాఠశాలల్లో ఎల్కేజీ యూకేజీ ల పుస్తకాలు సుమారు 4000 నుండి 5000 వరకు రూపాయలు తీసుకుంటున్నారని అన్నారు. ధనార్జన దేంగా నడిచే ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా విద్యాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య (టిబిఎస్ఎఫ్ ) ఆధ్వర్యంలో కార్పొరేట్ పాఠశాలల ముందు పలు ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## కుల బహిష్కరణ కావించబడ్డ కుటుంబానికి అండగా నిలబడ్డ డాక్టర్ సాప పండరి

**కుబీర్,జూన్ 12,సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ మండలంలోని పార్డీ(కే) గ్రామంలో ఎస్సీ మాల 25 కుటుంబాలకు చెందిన వారిని గ్రామస్తులు కుల బహిష్కరణ చేశారని,మాకు సహాయం నిరాకరణ చేయడం జరిగిందని,అన్యాయం జరుగుతుందని ఈ విషయంలో మాకు న్యాయం జరిపించమంటూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ డాక్టర్ సాప పండరికి పలు అంశములపై తమకు న్యాయం జరిపించాలని విన్నవించారు. మొండలం తాలూకా స్థాయిలో అధికారులు వచ్చి చెప్పినప్పటికీ గ్రామస్తులు వినడం లేదని మాకు సహాయ నిరాకరణ చేస్తూ మానసికంగా ఇబ్బందిలకు గురిచేస్తున్నారని బుధవారం ఎస్సీ మాల కుల పార్డీ(కె)అధ్యక్షులు షాహానే రంజిత్,ఎస్.సిద్దార్థ,ఎస్.దిగంబర్,జి.విశాల్ , పార్డీ(కె) గ్రామంలోని మాల కుటుంబానికి చెందిన గ్రామస్తులు డాక్టర్ సాప పండరి గారికి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ విషయంలో సాప పండరి మీకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఎదుటివారితో కూడా మాట్లాడి సామరస్య పూర్వకంగా, పరస్పర స్నేహ పూర్వకంగా కలిసిమెలిసి ఉండేలా ఒకటి రెండు రోజులలో తన వంతు ప్రయత్నం చేస్తానని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున మద్దతు ఉంటుందని తెలియచేశారు.

## భైంసా బస్టాండ్‌ను సందర్శించిన ఆర్ఎం

**భైంసా,జూన్ 12,సూర్య మేజర్ న్యూస్**

భైంసా బస్టాండ్‌ను ఆదిలాబాద్ జిల్లా రీజియన్ మేనేజర్ ప్రణీత్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఉద్యోగులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని డిపోల కంటే



అధిక ఈపీకే సాధించడం పట్ల ఉద్యోగులను అభినందించారు.ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

## ఉపాధ్యాయుడి హత్య
## వివరాలు సేకరిస్తున్న పోలీసులు

**జైనూర్ మే 12సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ బుధవారం ఉపాధ్యాయుడి హత్య జరిగిన విషయం తెలిసిందే. డీస్పీ నాగేందర్, సీఐ రహీం పాషా ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. నాగలకొండాకు చెందిన గజానంద్ (40) జైనథ్లోని మేడిగూడ జ్ పి హె స్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం తన స్వగ్రామం నుంచి గాదిగూడలోని అర్జుని వయా పాఠశాలకు వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో కొట్టి చంపేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్కు తరలించారు.



## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేత



**కాసిపేట, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపిపి రొడ్డ లక్ష్మి, ఎంపీటీసీ మేరు పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ములకల ప్రియాంక, ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రమేష్ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే విద్యార్థులు ఎంతో సంస్కారవంతంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలను ఎంతో సుందరంగా మామిడి తోరణాలతో అలంకరించారు. ప్రభుత్వం అందించే ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకాలతో పాటు మంచి ఆహ్లాద వాతావరణంలో నైపుణ్యం కల్గిన ఉపాధ్యాయులతో ఐఎఫ్‌పి ప్యానెల్ ద్వారా డిజిటల్ విద్యా బోధన సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వివరించారు. అలాగే గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు తానియా చూరా, నవ్యశ్రీ, ప్రీతి కుమారిలను శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేషబాబు,అంజాద్ పాషా,లచ్చన్న,రాజేష్, అనితా,మహేష్, క్రిష్ణ, రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుబీర్ గ్రామంలోని
## చేతిపంపుల మరమ్మత్తుల కొరకు వినతి పత్రం



**కుబీర్,జూన్ 12,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మేజర్ గ్రామపంచాయతీలో గ్రామసభ జరగగా గ్రామ సమస్యలను పంచాయతీ సెక్రటరీ విజయకుమార్,స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ దృష్టికి కుబీర్ గ్రామంలోని పలుచోట్ల ఉన్న చేతిపంపులు పనిచేయకపోవడం గురించి,వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వాడుకలోకి తీసుకురావాలని, విద్యుత్తు లేనటువంటి సమయంలో చేతిపంపుల వలన గ్రామ ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ డాక్టర్ సాప పండరి వినతి పత్రము అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని కందూర్ సంతోష్,పోగుల బాబు,జి.బాబు ఫెరోస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భైంసా ఫుడ్ బ్యాంకు కు గ్యాస్ పొయ్యి విరాళం

**లోకేశ్వరం,జూన్ 12,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిరంతరంగా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లాకు చెందిన లక్ష్మి వారి భర్త గారైన భూమన్న జ్ఞాపకార్థంగా దాదాపుగా 3000 రూపాయల విలువగల గ్యాస్ పొయ్యిని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆమెను భైంసా ఫుడ్ బ్యాంక్ చైర్మన్ ఎం. ఆంజనేయులు అభినందనలు తెలియజేశారు.

